మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

నవంబరు, 2022 సంపుటి 12 , సంచిక 6

www.namastenri.net



తానా లేడీస్ నైట్ విజయవంతం 8వ పేజీలో...



సరికొత్తగా మేఘా ఆకాష్ 13వ పేజీలో...




మునుగోడులో టీఆర్ఎస్ విజయం 3వ పేజీలో...



రూ.270 కోట్లతో అస్సాగో ఇథనాల్ పరిశ్రమ 5వ పేజీలో...



వైభవంగా జరిగిన బాటా స్వర్ణోత్సవ వేడుకలు 11వ పేజీలో...

NCC Urban
30+ years of Delivering Excellence

RERA No.: PO2400000379
For Blocks - 6, 8 & 12

NCC URBAN ONE
@ NARSINGI CIRCLE
Integrated township
with gated community

6 Blocks are Handed Over. 7th Block is Ready to Handover.
Few Flats are available in Block-8 to 12

3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors
Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities

Premium Blocks - 9 & 10
with 3380sft units




All set and ready.
Few flats just left for you
for a Grandeur Living

NCC Urban Gardenia
@ GACHIBOWLI

Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex




Toll-Free: 767-100-4000
saleshyd@nccurban.com | www.nccurban.com

Contact: 91001 77701, 99498 33255, 80083 00381,
91001 77728, 70329 97961

# మునుగోడులో టీఆర్ఎస్ విజయం

మునుగోడులో జరిగిన ఉప ఎన్నికలో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించారు. ఆయన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి అయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై 10,309 ఓట్ల మెజారిటీని సాధించారు. ఈ ఎన్నికలో మూడో స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి డిపాజిట్ దక్కించుకోలేకపోయారు. 2018 ఎన్నికల్లో కోల్పోయిన మునుగోడు స్థానాన్ని టీఆర్ఎస్ ఈ ఉప ఎన్నికల్లో తిరిగి దక్కించుకుంది. మునుగోడు నియోజకవర్గంలో మొత్తం 2,41,855 మంది ఓటర్లు ఉండగా.. 686 పోస్టల్ బ్యాలెట్లు సహా 2,25,878 ఓట్లు (93.41 శాతం) పోలయ్యాయి. ఇందులో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి 97,006 ఓట్లురాగా.. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి 86,697 ఓట్లు, పాల్వాయి స్రవంతికి 23,906 ఓట్లు వచ్చాయి. మొత్తం 686 పోస్టల్ బ్యాలెట్లు, 5 సర్వీసు ఓట్లలో.. టీఆర్ఎస్‌కు 405 పోస్టల్, 3 సర్వీసు ఓట్లు.. బీజేపీకి 211 పోస్టల్, ఒక సర్వీసు ఓటు.. కాంగ్రెస్‌కు 41 పోస్టల్, ఒక సర్వీసు ఓటు లభించాయి. మిగతా ఓట్లు బరిలో ఉన్న మిగతా 44 మంది అభ్యర్థులు, నోటాకు పడ్డాయి. ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపులో తొలుత బీజేపీ, టీఆర్ఎస్ మధ్య నువ్వానేనా అన్నట్టుగా కొనసాగింది. దీనితో రాష్ట్రవ్యాప్తంగా ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మొత్తం 15 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరిగింది. ఇందులో 3 రౌండ్లలో బీజేపీ ఆధిక్యం సాధించగా, మిగతా అన్ని రౌండ్లలో టీఆర్ఎస్ హవా కనిపించింది. కాంగ్రెస్ తొలి నుంచీ 3వ స్థానంలోనే ఉంది. మొదటి రౌండ్‌లో బీజేపీపై టీఆర్ఎస్ 1,292 ఓట్ల మెజారిటీ సాధించగా.. రెండో రౌండ్‌లో బీజేపీ 841 ఓట్ల మెజారిటీ సాధించింది. మూడో రౌండ్‌లోనూ బీజేపీకి 36 ఓట్లు ఎక్కువ వచ్చాయి. 4వ రౌండ్‌లో టీఆర్ఎస్‌కు 299 మెజారిటీ వచ్చింది. 5వ రౌండ్‌లో 817, 6వ రౌండ్‌లో 638, 7వ రౌండ్‌లో 399, 8వ రౌండ్‌లో 532, 9వ రౌండ్‌లో 852, 10వ రౌండ్ 488 ఓట్ల మెజారిటీని టీఆర్ఎస్ సాధించింది. అప్పటిదాకా ప్రతిరౌండ్‌లో వెయ్యిలోపే ఎక్కువ ఓట్లను సాధించిన టీఆర్ఎస్‌కు తర్వాత ఓట్లు పెరిగాయి. ఆ పార్టీకి 11వ రౌండ్‌లో 1,361, 12 రౌండ్‌లో 2వేల ఓట్లు, 13వ రౌండ్‌లో 1,345 ఓట్లు, 14వ రౌండ్‌లో 1,055 ఓట్లు మెజారిటీ వచ్చింది. చివరిదైన 15వ రౌండ్‌లో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డికి 88 ఓట్లు ఎక్కువ వచ్చాయి. పోస్టల్/సర్వీస్ బ్యాలెట్లలో టీఆర్ఎస్‌కు మరో 194 ఓట్లు ఎక్కువ వచ్చాయి. మొత్తంగా బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిపై టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 10,309 ఓట్లు మెజారిటీ సాధించారు.

మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ కోల్పోయింది. ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థికి డిపాజిట్ దక్కాలంటే ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం.. మొత్తంగా చెల్లుబాటైన ఓట్లలో ఆరో వంతు (16.7 శాతం) కంటే ఎక్కువ ఓట్లు రావాల్సి ఉంది. అంటే మునుగోడులో మొత్తంగా పోలైన 2,25,878 ఓట్లలో ఆరో వంతు అంటే 37,646 ఓట్లు, ఆపై వస్తే డిపాజిట్ దక్కినట్టు. కానీ కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతికి 23,906 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఆమెతోపాటు పోటీలో ఉన్న 45 మంది అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతయ్యాయి. మునుగోడు ఉప ఎన్నికలో విజయంతో మొత్తం నల్లగొండ జిల్లా మొత్తం టీఆర్ఎస్ వశమైంది. 2018 తరువాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన మూడు ఉప ఎన్నికల్లోనూ గెలిచి టీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించింది. టీఆర్ఎస్ పుట్టిన తరువాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఆలేరు నియోజకవర్గం మాత్రమే టీఆర్ఎస్ గెలిచింది. ఇప్పుడు మునుగోడు ఉప ఎన్నికలో గెలుపుతో జిల్లా మొత్తం గులాబీ జెండా రెపరెపలాడింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2018 సాధారణ ఎన్నికల తర్వాత మూడు ఉప ఎన్నికలు జరిగాయి. మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ విజయ దుందుభి మోగించడంతో రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు అంబరాన్నం టాయి. టీఆర్ఎస్ శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగితేలాయి. నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేస్తూ, పటాకులు కాలుస్తూ, స్వీట్లు పంచిపెడుతూ సంతోషం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్.. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సందడిగా మారింది. మధ్యాహ్నం నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. పటాకులు కాల్చి, మహిళలు, యువకులు ఉత్సాహంగా డ్యాన్స్‌లు చేశారు. **'టీఆర్ఎస్ ఫస్ట్ విక్టరీ'** అంటూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. సంబురాల్లో హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, ఎంపీ రంజిత్ రెడ్డి, పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్, టీఎస్ఐఐసీ చైర్మన్ గ్యాదరి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు. కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో జరిగిన సంబురాల్లో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట గాంధీ చౌరస్తాలో జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ తదితరులు పాల్గొని కార్యకర్తల్లో జోష్ నింపారు.



# ఉపఎన్నికల్లో గెలిచిన పార్టీలు






వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉపఎన్నికల్లో ఆయా చోట్ల ఊహించిన పార్టీలే విజయాన్ని దక్కించుకున్నాయి. తెలంగాణలోని మునుగోడులో జరిగిన ఉపఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన సమీప బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డిపై 10 వేలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. మహారాష్ట్రలోని అంధేరి ఈస్ట్లో మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే వర్గం అభ్యర్థి రుతుజ లట్కే విజయం సాధించారు. ఉద్ధవ్ ఠాక్రే ఏకనాథ్ షిండేల మధ్య విభేదాలతో ఎన్నికల సంఘం శివసేన ఎన్నికల గుర్తు అయిన విల్లు బాణాన్ని స్తంభింపజేసిన సంగతి తెలిసిందే. ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి కాగడా గుర్తును కేటాయించింది. కాంగ్రెస్ ఎన్సీపీ సైతం ఉద్ధవ్ అభ్యర్థికే మద్దతిచ్చారు. మరోవైపు బీజేపీ శివసేన (ఏకనాథ్ షిండే వర్గం) పోటీ చేయలేదు. దీంతో అందేరిలో ఎన్నిక ఏకపక్షం అయ్యింది. అందేరిలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న శివసేన ఎమ్మెల్యే రమేష్ లట్కే మరణించడంతో ఆయన భార్య రుతుజ లట్కే బరిలోకి దిగారు. ఆమెకు 66530 ఓట్లు వచ్చాయి. నోటాకు 12806 ఓట్లు రావడం గమనార్హం. పోటీ చేసిన ఇతర అభ్యర్థుల కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. హరియాణాలోని మాజీ ముఖ్యమంత్రి భజన్ లాల్ కుటుంబం ప్రతిష్ఠాత్మకంగా భావించిన అదంపూర్ అసెంబ్లీ స్థానంలో అధికార బీజేపీ తరఫున బరిలోకి దిగిన భజన్లాల్ మనమడు భవ్య బిష్ణోయ్ ఘనవిజయం సాధించారు. ఆయనకు 67462 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి 51752 ఓట్లు వచ్చాయి. కాగా అదంపూర్ భజల్లాల్ కుటుంబానికి కంచుకోట. 1968 నుంచి అక్కడ ఆ కుటుంబానికి చెందినవారే గెలుస్తున్నారు. ఒడిశాలోని ధామ్నగర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో అధికార బిజూ జనతాదళ్కు చుక్కెదురు అయ్యింది. బిజూ జనతాదళ్ (బీజేడీ) అభ్యర్థిపై బీజేపీ అభ్యర్థి 9881 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ సిట్టింగ్ బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్న బిష్ణు చరణ్ సేథి సెప్టెంబ మరణించడంతో ఉప ఎన్నిక నిర్వహించారు. బిష్ణు చరణ్ సేథి తనయుడు సూర్యభన్ని సూరజ్కు బీజేపీ సీటు ఇచ్చింది. ఈ ఎన్నికల్లో ఆయనకు 80351 ఓట్లు పోలవ్వగా.. బీజేడీ అభ్యర్థి అబంతి దాస్కు 70470 ఓట్లు వచ్చాయి.

ఉత్తరప్రదేశ్లోని గోలా గోకర్నాథ్ సీటును బీజేపీ గెలుచుకుంది. ఆ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే అర్వింద్ గిరి మరణంతో ఉప ఎన్నిక జరిగింది. ఇక్కడ ఆయన తనయుడు అమన్గిరిని బీజేపీ బరిలో దించింది. ఆయన తమ సమీప ప్రత్యర్థి సమాజ్వాదీ పార్టీకి చెందిన వినయ్ తివారీపై 34వేల ఓట్ల తేడాతో విజయం సాధించారు. కాంగ్రెస్ బీఎస్పీ అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ ప్రధానంగా బీజేపీ ఎస్పీ మధ్యే పోటీ నెలకొంది.

బిహార్లోని గోపాల్గంజ్ మొకామా అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆర్జేడీ గెలుపొందాయి. గోపాల్గంజ్లో బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే సుభాష్ సింగ్ మృతి చెందడంతో మొకామాలో ఆర్జేడీ ఎమ్మెల్యే అనంత్సింగ్పై అనర్హత వేటు పడటంతో ఉప ఎన్నికలు జరిగాయి. దీంతో ఈ రెండు స్థానాల్లో ఆయా పార్టీలు ఆ నేతల సతీమణుల్ని బరిలో దించి విజయం

# కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు




భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి గత నెలలో కనబరిచిన ప్రదర్శనకుగాను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డుకు ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న టీ20 ప్రపంచకప్లో విరాట్ కోహ్లి అద్భుతమైన ఫామ్ను కొనసాగిస్తున్నాడు. పాకిస్తాన్పై అసాధారణ ఇన్నింగ్స్తో (82 నాటౌట్) జట్టును గెలిపించిన కోహ్లి... నెదర్లాండ్స్ (62 నాటౌట్), బంగ్లాదేశ్ (64 నాటౌట్)లపై కూడా అజేయ అర్ధసెంచరీలతో శివమెత్తాడు. దక్షిణాఫ్రికా (12)తో విఫలమైన కోహ్లి... జింబాబ్వేపై 26 పరుగులు చేశాడు. ప్లేయర్ ఆఫ్ ది మంత్ కోసం జింబాబ్వే క్రికెటర్ సికిందర్ రాజా, సౌతాఫ్రికా ప్లేయర్ డేవిడ్ మిల్లర్ కూడా పోటీ పడ్డారు. కానీ టైటిల్ను ఇండియన్ బ్యాటర్ కోహ్లి ఎగురేసుకుపోయాడు. అక్టోబర్ నెలలో కేవలం నాలుగు ఇన్నింగ్స్లో మాత్రమే కోహ్లి బ్యాటింగ్ చేశాడు. కానీ దాంట్లో మూడు మ్యాచుల్లో అద్భుతమైన గేమ్ ఆడాడు.



# భారత సీజేఐగా జస్టిస్ చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం

భారత సుప్రీంకోర్టు అత్యున్నత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డీవై చంద్రచూడ్ ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ డీవై చంద్రచూడ్తో ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా రెండేళ్ల పాటు సీజేఐగా జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవిలో కొనసాగనున్నారు.

# గుమ్మళ్లదొడ్డిలో రూ.270 కోట్లతో అస్సాగో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిగా అనుకూల వాతావరణం ఉందని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పారిశ్రామికవేత్తలకు మన ప్రభుత్వం సింగిల్ విండోలోనే అనుమతులు ఇస్తున్నందున ఎంతో మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రంపై అత్యంత ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే పారిశ్రామిక దిగ్గజం అస్సాగో భారీ పెట్టుబడితో ఇక్కడ ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో రూ.270 కోట్లతో అస్సాగో ఇండస్ట్రియల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇథనాల్) పరిశ్రమకు ఆయన కంపెనీ సీఎండీ, సీఈఓ ఆశీష్ గుర్నానీ.. తండ్రి, టెక్ మహీంద్ర ఎండీ, సీఈఓ సీపీ గుర్నానీలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆశీష్‌గుర్నాని, సీపీ గుర్నానీలను దావోస్‌లో కలిసి మాట్లాడి.. ఆరు నెలలు తిరక్కుండానే గుమ్మళ్లదొడ్డిలో ఇథనాల్ పరిశ్రమకు భూమి పూజ చేసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి ఇంతకన్నా వేరే నిదర్శనం ఏముంటుందని అన్నారు.

ఈ ప్లాంట్‌ను ఇక్కడికి తీసుకొచ్చేందుకు అడుగులు ముందుకు వేసిన అస్సాగో ఇండస్ట్రీస్ ఎండీ, సీఈఓ ఆశీష్ గుర్నాని, ఆయనకు అన్ని విధాలా మార్గదర్శకత్వం వహిస్తున్న తండ్రి, టెక్ మహీంద్రా ఎండీ, సీఈఓ సీపీ గుర్నాని, ఇక్కడికి విచ్చేసిన ప్రతి అక్క, చెల్లెమ్మ, ప్రతి సోదరుడు, స్నేహితుడు.. అందరికీ హృదయ పూర్వక అభినందనలు. టెక్ మహీంద్రా.. పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీ అనే విషయం మనందరికీ తెలుసు. ఈ పారిశ్రామిక దిగ్గజ కంపెనీ సీఈఓ సీపీ గుర్నానీ కుమారుడు



అశీష్ గుర్నానీ ఆధ్వర్యంలో ఇక్కడ 2 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్లాంట్‌తో 300 నుంచి 400 మందికి ఉద్యోగాలు రానున్నాయి. వాటిలో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని మనం చట్టం తీసుకురావడంతో చదువుకున్న మన పిల్లలకు మంచి జరుగుతుంది. తూర్పు గోదావరి జిల్లా రైతులకు, వ్యవసాయాధారమైన ఈ ప్రాంతానికి చాలా మేలు చేస్తుందని చెప్పారు. తుపాన్లు, వరదలు వచ్చినప్పుడు ధాన్యం రంగు మారిపోవడమే కాకుండా ముక్కిపోవడం, బియ్యం విరిగిపోయే పరిస్థితులు ప్రతి సంవత్సరం రాష్ట్రంలో చూస్తూనే ఉన్నాం. ఇటువంటి సమస్యలకు ఈ ప్లాంట్ పరిష్కారం చూపిస్తుందని తెలిపారు. బ్రోకెన్ రైస్‌తో పాటు నూకలు, మొక్కజొన్న.. ఈ రెండింటి ఆధారంగా ఈ ఇథనాల్ ప్లాంట్ పని చేస్తుంది. దానివల్ల మన రైతులకు మేలు జరుగుతుంది. రంగు మారిన, విరిగి పోయిన ధాన్యానికి కూడా మంచి రేటు ఇప్పించగలిగే గొప్ప అవకాశం ఉంటుంది. ఈ ప్లాంట్‌ను జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పద్ధతిలో నిర్మిస్తుండటంతో కాలుష్యానికి అవకాశాలు చాలా తక్కువ. ఈ ప్లాంటుతో పాటు బై ప్రొడక్ట్ కింద హైక్వాలిటీ ప్రోటీన్ పశువుల దాణా, చేపల మేత, కోళ్ల దాణా వంటి ఫీడ్ అందుబాటులోకి వస్తుంది.

త్వరితగతిన ఇక్కడ ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా పారిశ్రామిక వేత్తల వద్ద, రకరకాల ఫోరమ్‌ల వద్ద మన రాష్ట్రంలో జరుగుతున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి ప్రస్తావించే అవకాశం, పరిస్థితులు వస్తాయి. దానివల్ల ఇంకా ఎక్కువ పరిశ్రమలు గుర్నానీ ద్వారా మన రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉంటుంది. ప్రతి అంశంలో మేం మీకు తోడుగా ఉంటామని గుర్నానీకి మాట ఇస్తున్నాను. మీకు ఏ రకమైన ఇబ్బంది వచ్చినా కేవలం ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే ఉంటామనే విషయాన్ని మనసులో పెట్టుకోండి. ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పరిశ్రమలు తీసుకురావడం ద్వారా మా పిల్లలకు మరిన్ని ఉద్యోగాలు వచ్చేలా చేయడానికి మీరు అంబాసిడర్‌లా ఉండండి.

అస్సాగో ఇండస్ట్రియల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ అశిష్ గుర్నాని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తానేటి వనిత, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎంపీలు మార్గాని భరత్, వంగా గీత, చింతా అనురాధ, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె మాధవీలత, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ఆదిశంకరుల భారీ విగ్రహం విశాఖలో



విశాఖలో ఆదిశంకరాచార్యుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు విశాఖ శ్రీశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి తెలిపారు. ప్రపంచాన్ని ఆకర్షించేలా శంకరుల ప్రతిమ ఉంటుందని చెప్పారు. కోనసీమ జిల్లా ముక్కామలలో కంచి కామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతిని స్వరూపానందేంద్ర సరస్వతి, పీఠం ఉత్తరాధికారి స్వాత్మానం దేంద్ర సరస్వతి కలిసి వైదిక, ఆధ్యాత్మిక, సంప్రదాయపరమైన అంశాలపై చర్చించారు. స్వరూపానందేంద్ర మాట్లాడుతూ వానప్రస్థంలోకి అడుగుపెడుతోన్న వృద్ధ దంపతుల కోసం పురాణ, వేదాంత పరమైన ధర్మ సందేహాల నివృత్తికి ప్రత్యేక కోర్సుని ప్రవేశ పెట్టే ఆలోచన ఉందని, 2-3 ఏళ్ల నిడివితో కోర్సుని రూపొందించాలని భావిస్తున్నామని విజయేంద్ర సరస్వతి దృష్టికి తీసుకెళ్లారు. స్వరూపానందేంద్ర యోచన పట్ల విజయేంద్ర సరస్వతి హర్షం వ్యక్తం చేశారు. అర్చకత్వం, ఆలయ సంపద పరిరక్షణ తదితర అంశాలపై కూడా ఇరువురూ చర్చించారు. హైందవ ధర్మం పరిరక్షణకు విశాఖ శ్రీశారదాపీఠం చేస్తున్న కృషిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటు న్నామని విజయేంద్ర సరస్వతి చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ధర్మం కోసం ధైర్యంగా మాట్లాడే పీఠాధిపతులు స్వరూపానం దేంద్ర సరస్వతి అని ఆయన పేర్కొన్నారు. అనేకసార్లు గురువులు జయేంద్ర సరస్వతితో కలిసి విశాఖ శ్రీశారదా పీఠాన్ని సందర్శించిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. పీఠం నుంచి వెలువడిన అనేక వేదాంత గ్రంథాలను పరిశీలించినట్టు తెలిపారు.



ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్‌ను కలిసిన సినీనటుడు అలీ దంపతులు. రాష్ట్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా అలీ నియామకం. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన అలీ దంపతులు.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Vоume:12 November : 2022 Issue: 6

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# తెలంగాణలో విజయవంతమైన భారత్ జోడో యాత్ర



కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలో విజయవంతమైంది. ఆయన పర్యటన చేసిన ప్రాంతంలో ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఎంతోమంది ఆయనతోపాటు కలిసి పాదయాత్ర లో పాల్గొని ఆయనకు మద్దతును అందించారు. రాహుల్ గాంధీ పాదయాత్ర తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రారంభమై కర్నాటక నుంచి మక్తల్‌లోని కృష్ణా బ్రిడ్జి ద్వారా తెలం గాణలోకి ప్రవేశించింది. 12 రోజుల పాటు 375 కిలోమీటర్ల దూరం నడిచి నిజామాబాద్ జిల్లా నుంచి మహారాష్ట్రకు రాహుల్ గాంధీ పయనమయ్యారు. మక్తల్ దగ్గర ఎంటరై.. జుక్కల్ మద్దునూర్ వద్ద రాహుల్ గాంధీకి తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వీడ్కోలు పలికారు. రాహుల్ పాద యాత్ర తెలంగాణలో ఉత్సాహంగా సాగింది. దారివెంట వివిధ వర్గాల ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ రాహుల్ నడవడంతోపాటు బ్రేక్ సమయం లోనూ ప్రజలతో ప్రత్యేకంగా భేటీ అయి, రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులతో సమావేశమై సమస్యలు తెలుసు కున్నారు. పాదయాత్రలో రాహుల్ వెంట నడిచిన వారిలో బీడీ కార్మికులు, ఉద్యోగులు, ప్రైవేట్ సిబ్బంది, గల్ఫ్‌లో పని చేసే వారి కుటుంబాలు, ఇతరత్రా ఉన్నారు. వేర్వేరు వృత్తి కులాల కార్మికులు రాహుల్ గాంధీని కలిసారు. దారి పొడవునా రాహుల్ ప్రజలు తరలి రావడం రాహుల్‌లో పలుమార్లు జోష్ పెంచింది. తెలంగాణలో ఆయన ప్రధానంగా ఎంచుకున్న అంశాలు.. విద్య, వైద్యం, నిరుద్యోగం. అందుకే ఆ సమస్యలపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఉత్సాహ పరుస్తూ రాహుల్ ముందుకు సాగారు. గోండులు, కోయలతో కలిసి నృత్యాలు చేశారు. చర్నాకోలతో విన్యాసం చేశారు. విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడారు. వారు చేసిన కరాటే వంటి ప్రదర్శనలు చూసి ప్రోత్సహించారు. విద్యార్థులతో కలిసి పరుగెత్తారు. ఒగ్గు కళారూపాలు తిలకించారు. వారితో కలిసి డోలు వాయించారు. ఇలా అన్ని వర్గాలతోనూ మమేకమవుతూ రాహుల్ గాంధీ తమ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. హైదరాబాద్ లో చార్మినార్ వద్ద రాజీవ్ సద్భావన స్థూపంపై రాహుల్ గాంధీ జాతీయ జెండా ఎగరేశారు. నెక్లెస్ రోడ్డు ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఆయన చేసిన ప్రసంగం కార్యకర్తల్లో జోష్‌ను పెంచింది. తెలంగాణలో రాహుల్ గాంధీ ప్రధానంగా మోదీ, కెసీఆర్‌లను లక్ష్యంగా చేసుకుని ఆయన ప్రసంగించారు. కేంద్రంతో పాటు రాష్ట్రంలో సమస్యలు ఎత్తి చూపుతూ కేసిఆర్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మోదీ, కేసిఆర్ ఇద్దరు మిత్రులేనని మరీ మరీ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు రు-ణమాఫీ చేస్తామని, ధరణి వల్ల భూములు కోల్పోయిన వారి భూములు తిరిగి వారికే ఇస్తామని భరోసా ఇచ్చారు. అత్యంత కీలకమైన పొత్తుల అంశంపై ఊహాగానాలకు రాహుల్ తెర దించారు. టీఎర్ఎస్ తో పొత్తు ఉండదని రాహుల్ గాంధీ క్లారిటీ ఇచ్చారు. రాహుల్ పాదయాత్ర తెలంగాణలో విజయ వంతం కావడంపై తెలంగాణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతోషంగా ఉన్నారు.





# ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్

అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోగల టాంపా నగరంలో టీడీపీ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 30న జరిగిన మీట్ అండ్ గ్రీట్ సభకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు ఏ.వీ. రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ.వీ. రమణ మాట్లాడుతూ జగన్ రెడ్డి తన సైకో మనస్తత్వంతో కుల, మత, ప్రాంత విద్వేషాలను రెచ్చగొడుతూ, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను భయపెడుతూ రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ఆంధ్రప్రదేశ్ అంటే అభివృద్ధి ప్రదేశ్గా ఉండేదని, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అరాచకం,అవినీతి, అక్రమాలకు చిరునామాగా మారిపోయిందని అన్నారు. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నా టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు నాయకత్వమొక్కటే మార్గమని అన్నారు. అందుకనే నాయకులందరూ చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడమే ఏకైక లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నాట్స్ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసులు ప్రసంగిస్తూచంద్రబాబు పాలనలో ప్రవాస భారతీయులు ఏపీలో పెట్టుబడులుపెట్టడానికి ఉత్సాహంగా ముందుకు వచ్చేవారని, కానీ ప్రస్తుత జగన్ అరాచక పాలనలో ప్రవాస భారతీ-యులు అసలు ఆంధ్రప్రదేశ్కు రావడానికే భయపడుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ ఐటీ కంపెని అధినేత వీరమాచినేని శ్రీధర్, ప్రముఖ పారిశ్రామికవేత్త డా.దేవయ్య పగిడిపాటి, శ్రీనాథ్ రావుల, శ్రీనివాస్ మల్లాది, %ీ=×% టీడీపీ ఇంచార్జ్ అజయ్ దండమూడి, ప్రశాంత్ పిన్నమనేని, శివ తాళ్లూరి, ప్రసాద్ కొసరాజు, నాగేంద్ర తుమ్మల తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీ ప్రభంజనం ఖాయం : టీడీ జనార్ధన్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ రాక్షస పాలనను అంతమొందించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ అన్నారు. బహ్రెయిన్లో నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమానికి టీడీ జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎన్ఆర్ఐ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రావి రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టీడీ జనార్ధన్ మాట్లాడుతూ 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి చరిత్ర సృష్టించారు. సీఎంగా ఎన్టీఆర్ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగిస్తూనే అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో చంద్రబాబు నాయుడు నూతన వరవడి సృష్టించారు.

అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో ప్రభుత్వంపై భారం పడకుండా 33 వేల ఎకరాల భూమి సేకరించారు. ఇది చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమైంది. సీఎం జగన్ పాలనలో ఏపీ అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టి అభివృద్ధి పథంలో నడిపించడం ఒక్క చంద్రబాబు వల్లే సాధ్యం. రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావడం చారిత్రక అవసరం అని అన్నారు.

టీడీపీ బహ్రెయిన్ విభాగం అధ్యక్షుడు రఘునాథబాబు నేతృత్వంలోని నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రవాసాంధ్రులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కౌన్సిల్ కన్వీనర్ హరిబాబు, బహ్రెయిన్ టీడీపీ ఉపాధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి ఏవీ రావు, కోశాధికారి బొల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ మెర్లయన్ సింగపూర్ వారి ఆధ్వర్యంలో కార్తికవనభోజనాలు

సింగపూర్లోని ఆర్యవైశ్యులందరు భక్తిశ్రద్ధలతో సింగపూర్ కు దగ్గరలో ఉన్నకూర్మ ద్వీపంలో (కుసు ఐలాండ్) కార్తికవనభోజనాలను నిర్వహించారు, అందరు అనుకొన్న ప్రకారం ఉదయమే వారి వారి ఇంటినుండి తయారు చేసుకొన్న ఒక్కొక్క వంటకాన్ని తీసుకొని సామూహికంగా సముద్ర నౌక విహారం చేసి కుసు ద్వీపాన్ని చేరుకొన్నారు, మొదటగా సముద్రమునుండి సేకరించిన ఇసుకతో విజయలక్ష్మి, ముక్క ఇంద్రయ్య కుటుంబం, అంజలి, చైతన్య గార్లు కలిసి ఒక సైకత లింగాన్ని ఏర్పాటు చేసారు, తరువాత సభ్యులందరు సామూహిక లింగాష్టకంలో పాల్గొన్నారు, పిదప శ్రీ మారియమ్మన్ ఆలయంనుండి తెచ్చిన అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. కార్యక్రమ ఆరంభ ప్రసంగాన్ని క్లబ్ సెక్రటరీ నరేంద్రకుమార్ నారంశెట్టి గారు ప్రసంగిస్తూ కార్తీకమాస వైభవాన్ని, మరియు కార్తీకమాస ప్రాముఖ్యతను మరియు శివుని యొక్క రూపాలు మరియు విశిష్టతను సభ్యులకు వివరించారు, అందరు కలిసి సామూహిక కార్తీక దీప సమర్పణ చేసారు. తరువాత కార్యక్రమంలో చిరంజీవి మౌల్య కిషోర్ నాట్య ప్రదర్శన అందరిని ఆకట్టుకొంది. పిదప అమృత వాణి మరియు మానస గార్ల నృత్య ప్రదర్శన జరిగింది. భోజన కమిటీని సమన్వయము చేసుకుంటూ నడిపించిన సభ్యుల్లో ముఖ్యంగా వినయ్, శిల్ప



ముకేష్, దివ్య మంజుల, స్వప్న మంచికంటి, నీమ ఆనంద్, శ్రావణి, హైందవి లు 80 కి పైగా కుటుంబాలతో 250 మంది సభ్యులని సమన్వయంచేసుకొంటూ షడ్రసోపేతమైన విందు భోజనాలు సభ్యులందరికి అందించారు. అనంతరం ఫ్లాష్ మాబ్ మరియు విఘ్నేశ్వర్ రావ్ మరియు మానస గారి సహకారంతో ఫ్యాషన్ వాక్ కార్యక్రమం అందరిని ఆనందిం పచేసింది. శశిధర్, విశ్వేశ్వర్, దత్త గారి సహాయంతో సభాప్రాంగణాన్ని అలంకరించినపిమ్మట పిల్లలకి, మహిళలకి ప్రత్యేక ఆట పాటల కార్యక్రమం మరియు యాదా నరేష్ మరియు శ్రావణి ఆధ్వర్యంలో సాగిన ప్రత్యేక అభినయ విజేతలకు ప్రత్యేక బహుమతులు అందించడం జరిగింది.

# తానా లేడీస్ నైట్ విజయవంతం



మహిళా మణుల ఆనందోత్సాహాల నడుమ తానా లేడీస్ నైట్ అక్టోబర్ 21 శుక్రవారం రాత్రి అమెరికాలోని మిషిగన్‌లో ఘనంగా జరిగింది. భారీ సంఖ్యలో 500 మందికి పైగా మహిళలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 80 వేల డాలర్లు విరాళాలు అందించారు. ఆటపాటలతో, విందు వినోదాలతో, ఉల్లాసంగా ఉత్సాహంగా ఉత్సవంగా జరిగిన ఈ కార్యక్రమం మహిళలలో నూతన ఉత్తేజాన్ని నింపింది. ఈ కార్యక్రమం తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు, తానా ఫౌండేషన్ ట్రస్టీ సురేష్ పుట్టగుంట, మను గొంది సారథ్యంలో జరిగింది. ఈ సందర్భంగా నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ 'ఈ కార్యక్రమానికి మహిళల నుంచి మంచి స్పందన వచ్చింది. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో, గౌరవించపడతారో అక్కడ దేవతలు ఉంటారు అంటారు. మహిళలను గౌరవించడం అందరి కర్తవ్యం. మహిళా శక్తి అసాధారణమైనది. మహిళామణులు తలచుకుంటే ఏదైనా సాధించగలరు. మహిళల్లో చైతన్యం కలిగించడానికి వారికి వినోదంతో పాటు వికాసం కలిగించటానికి తానా ఫౌండేషన్ ఈ లేడీస్ నైట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

తానా చేస్తున్న చారిటీ కార్యక్రమాలలో మహిళలు పాల్గొని సహాయం అందించాలని" ఆయన అన్నారు. తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల చైర్మన్ హనుమయ్య బండ్లమాట్లాడుతూ "తానా మొదటి నుంచి మహిళా సేవలకు పెద్దపీట వేయడం జరిగింది. మహిళా సాధికారత దిశగా తానా తాన వంతు కృషి చేస్తుంది." అన్నారు. సురేష్ పుట్టగుంట మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన 80,000 డాలర్లు విరాళాలు తానా అన్నపూర్ణ ప్రాజెక్టు ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిత్య ఉచిత అన్నదాన కార్యక్రమం ఒక సంవత్సరంకాలంపాటు కొనసాగించేందుకు ఉపయోగించడం జరుగుతుందన్నారు.

తానా ఉమెన్ కో ఆర్డినేటర్ ఉమా కటికి మాట్లాడుతూ సహనానికి– సాహసానికి, ఓర్పుకి– నేర్పుకి మహిళలు ప్రతిబింబాలు. ఇటీవలికాలంలో వారు అన్ని రంగాల్లో ముందుకు దూసుకొని పోవడం అభినందనీయమన్నారు. మను గొంది మాట్లాడుతూ మా ఆహ్వానం మన్నించి ఇంత పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పని చేసిన వారికి ధన్యవాదాలు అన్నారు.

తానా కల్చరల్ కో ఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. నమస్తే ఫ్లేవేర్ రెస్టారెంట్ వారు చక్కని విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారత్ నుంచి ప్రత్యేక అతిథులుగా యాంకర్ ఉదయభాను, సినీ గాయని మంగ్లీ హాజరై అలరించారు.

ఈ కార్యక్రమం తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు ప్రోత్సాహంతో జరిగింది. తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ, రీజనల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గోగినేని, తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లక్ష్మీ దేవినేని తదితరుల పర్యవేక్షణలో జరిగింది.


రాణి అల్లూరి వందన సమర్పణ చేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వలంటీర్లకు, స్పాన్సర్‌లకు, డోనర్లకు, ప్రతీ ఒక్కరికీ పేరు పేరు నా





## న్యూజెర్సీలో సీతారామం టీమ్... అభిమానుల సంతోషం

తెలుగు రాష్ట్రాలతోపాటు అమెరికాలో సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న సీతారామం చిత్ర బృందం న్యూజెర్సీలో సందడి చేసింది. ఉమానియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్‌లో ఆ చిత్ర బృందం పాల్గొనడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలు పంచుకుంది. ఈ కార్యక్రమంలో ఈ సినిమా హీరో దుల్కర్ సల్మాన్ – హీరోయిన్ మృణాళ్ ఠాకూర్ తో పాటు దర్శకుడు హను రాఘవపూడి, నిర్మాత స్వప్నదత్ తదితరులు పాల్గొన్నారు. ఇంతమంది తెలుగువారిని ఒకేచోట కలుసుకోవటం సంతోషంగా ఉందని,ఈ ఆవకాశం కల్పించిన ఉమానియా టీంకి దుల్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని యాంకర్ ఉదయభాను ఉత్సాహంగా నిర్వహించారు. 600లకుపైగా ప్రవాసాంధ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నారైల మధ్య చిత్రయూనిట్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యుబ్లడ్ యాప్ గురించి వివరించారు. రక్తదానం, అలాగే రక్త గ్రహీతల పూర్తి సమాచారంతో అద్భుతమైన యాప్ ని సృష్టించిన జై యలమంచిలిపై హీరో దుల్కర్ సల్మాన్, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ప్రశంసలు కురిపించారు. ఈ ఈవెంట్‌లో అధిక సంఖ్యలో పాల్గొన్న యువతకు స్పెషల్ టాస్క్ ఇవ్వడం ప్రత్యకేంగా నిలిచింది. హీరో దుల్కర్ సల్మాన్ కు – హీరోయిన్ మృణాళ్ ఠాకూర్ కు లవ్ లెటర్ రాసి ఇంప్రెస్ చేయమని యూత్‌ను మరింత ఉత్సాహపరిచారు. యాంకర్ ఉదయభాను. దీంతోపాటు చిన్నారుల నృత్యాలు, మహిళల ఫ్యాషన్ షో అలరించింది. ఈ సినిమాలోని ఒక పాటను పాడిన చిన్నారి ఈషాన్విని డైరెక్టర్ హను రాఘవపూడి అభినందించారు. కన్నుల పండువగా జరిగిన కార్యక్రమానికి యు బ్లడ్, జై స్వరాజ్య, జెఎస్‌డబ్ల్యూటీవి బాలాజీ ఫ్లవర్స్, కోరల్ బీడ్స్ గ్రాండ్ స్పాన్సర్‌గా వ్యవహరించాయి. ఈ మీట్ అండ్ గ్రీట్ గ్రాండ్ సక్సెస్‌కు సహకరించిన గ్రాండ్ స్పాన్సర్స్, మిగతా స్పాన్సర్లుకి ,ప్రేక్షకులందరికి ఉమానియా టీమ్ తరపున లక్ష్మీ దేవినేని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# కోవిడ్ సేవలకు తానాకు రెడ్ క్రాస్ అవార్డు

కోవిడ్ సమయంలో తెలుగు రాష్ట్రాల్లో ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించిన సేవలకు ఆంధ్రప్రదేశ్ రెడ్‌క్రాస్ వారు అవార్డును, బంగారు పతకంను బహుకరించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఈ అవార్డును, బంగారు పతకాన్ని తానా తరపున తానా టీమ్స్ స్క్వేర్ చైర్ కాకర్ల సురేష్‌కు, శిరీష తల్లితండ్రులకు అందజేశారు. తానా అరుదైన గుర్తింపుని, గౌరవాన్ని ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో అందుకుంది. ఈ అద్భుత సంఘటనకు విజయవాడ వేదికకైంది.

కోవిడ్ –19 కి చిక్కి ప్రజలు విలవిలాడుతున్న దురదృష్ట క్షణాల్లో, ఎప్పటిలాగే తానా, తన సహృదయతను చాటుకుంది. రెండో వేవ్ సందర్భంలో కోవిడ్ రోగులు విపరీతమైన భయఆందోళనలకు గురైన సమయమది .ఒక్కసారిగా విరుచుకు పడ్డ మహమ్మారి వల్ల, బెడ్స్ , ఆక్సిజన్ సిలిండర్స్, ప్రాణ రక్షక మందులు,తగినన్ని లభించక ప్రజలు విలవిల్లాడిన తరుణమది.




ఆనాటి అధ్యక్షులు శ్రీ జయశేఖర్ తాళ్లూరి గారి నేతృత్వంలో, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ శ్రీ అంజయ్య చౌదరి గారి ఆధ్వర్యంలో కార్యవర్గం మొత్తం కార్యోన్ముఖమై, రంగలోకి దిగింది తానా సేవా సేన. ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు తన మార్క్ ని చూపించే శ్రీమతి శిరీష తూనుగుంట్ల తన ఎన్నికల పనిని కూడా ప్రక్కన పెట్టి రేయింబవళ్ళు కష్టపడి పనిచేశారు. 24 గంటలు రౌండు ది క్లాక్ అందు బాటులో ఉండే విధంగ్ాఖఋఎశీజఱఅ 19.ఎశీఎ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చి హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏ హాస్పిటల్లో బెడ్స్, ఆక్సిజన్ వసతి, మందులు దొరుకుతున్నాయో వివరాలు కూడా ఇచ్చారంటే తానా ఎలా పనిచేసిందో ఎవరైనా ఊహించుకోవచ్చు.

రెండు రాష్ట్రాల రోగులకు సహాయ సహకారాలందించినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ లో తానా రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి గారి సమన్వయంతో ఈ మహాయజ్ఞాన్ని నిర్వహించింది. 40000 మెడికల్ కిట్స్,650 ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్,120 వెంటిలేటర్స్ రెడ్ క్రాస్ స్ ద్వారా రోగులకు పంపిణి చేసింది. వాటితో పాటు నిత్యావసర సరుకులు, మాస్కులు, అందజేసి ఎంతో మందిని ఆదుకుంది తానా .ఈ విశిష్ట సేవల్ని గుర్తించి తానా సంస్థకు, ఈ సేవా కార్యక్రమ నిర్వహణలో కీలక భూమిక పోషించిన శ్రీమతి శిరీష తూనుగుంట్లకు విశిష్ట సేవా గోల్డ్ మెడల్స్ ప్రకటించింది.

విదేశాల్లో ఉండి కూడా తమ మాతృ గడ్డపై మమకారం తగ్గక పోవడమే కాకుండా ఆపద, అవసరాల్లో మేము మీకు అండగా ఉంటామని ప్రపంచానికి ప్రకటించిన సేవామూర్తులకు ఇది తగిన గుర్తింపుగా పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. అక్టోబర్ నెల 28వ తేదీ నాడు జరిగిన పురస్కారాల ప్రధాన సభలో రాష్ట్ర గవర్నర్ విశ్వ భూషణ్ హరిచందన్ విజయవాడలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ జరిగిన బ్రహ్మాండమైన సభలో ఈ అవార్డులు అందజేశారు. తానా తరుపునకాకర్ల సురేష్, శ్రీమతి శిరీష తూనుగుంట్ల తరపున ఆమె తండ్రి మిట్టపల్లి పాండు రంగారావు ఈ అవార్డులు అందుకున్నారు

---

## గ్రంథాలయాల తీరు తెన్నులపై

# తానా ప్రపంచ సాహిత్య వేదిక చర్చ విజయవంతం

తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న "నెల నెలా తెలుగు వెలుగు' కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా అక్టోబర్ 30న అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్నెట్‌లో నిర్వహించిన "తెలుగునాట నాటి గ్రంథాలయోద్యమం – నేటి గ్రంథాలయాల పరి(దు)స్థితి" అనే 41వ సాహిత్య కార్యక్రమం విజయవంతంగా జరిగింది. తానా ప్రపంచ సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రనివాస్ ఈ సభను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా.అయాచితం శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ శ్రీ మందపాటి శేషగిరిరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఇరు రాష్ట్రాలలో గ్రంథాలయరంగాలలో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేశారు. విశిష్ట అతిథులుగా – అన్నమయ్య ఆధ్యాత్మిక గ్రంథాలయం – గుంటూరు, వ్యవస్థాపకులు లంకా సూర్యనారాయణబీ గాడిచర్ల ఫౌండేషన్ – కర్నూలు, అధ్యక్షులు కురాడి చంద్రశేఖర కల్కూరబీ శ్రీ రాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయం – వరంగల్, కార్యదర్శి కుందావఝ్జల కృష్ణమూర్తిబీ సర్వోత్తమ గ్రంథాలయం – విజయవాడ, కార్యదర్శి డా.రావి శారదబీ శారదా గ్రంథాలయం – అనకాపల్లి, అధ్యక్షులు కోరుకొండ బుచ్చిరాజుబీ శ్రకృష్ణ దేవరాయ తెలుగు భాషానిలయం – హైదరాబాద్, గౌరవ కార్యదర్శి తెరునగరి ఉదయతర్లుబీ సీ.పీ బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రం – కడప నిర్వాహకులు డా.మూల మల్లిఖార్జున రెడ్డిబీ విశాఖపట్నం ఫౌర గ్రంథాలయం – విశాఖపట్నం, గ్రంథాలయాధికారి ఎం. దుర్గేశ్వర రాణిబీ పౌరస్వత నికేతనం గ్రంథాలయం–వేటపాలెం నిర్వాహకులు కే.శ్రీనివాసరావుబీ గౌతమీ ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయం – రాజమహేంద్రవరం అభివృద్ధి కారకులు డా. అరిపిరాల నారాయణ తమ తమ గ్రంథాలయాల స్థాపన, వాటి చరిత్ర, వర్తమాన స్తితి, ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ సహకారలేమి, ఎదుర్కుంటున్న సవాళ్ళు, భవిష్య ప్రణాళిక మొదలైన అంశాలను సోదాహరణంగా వివరించారు. తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ – "తెలుగు నాట నాటి గ్రంథాలయోద్యమం – నేటి గ్రంథాలయాల పరి(దు)స్థితి" అనే అంశంపై చర్చ ఈనాడు చాలా అవసరం అని, నేటి గ్రంథాలయాలే రేపటి తరాలకు విజ్ఞాన భాండాగారాలని, వాటిని నిర్లక్ష్యం చెయ్యకుడదన్నారు. వాటిని పరిరక్షించి, పెంపొందించే క్రమంలో ప్రభుత్వాలు శ్రద్ధ చూపి అవసరమైన నిధులు సమకూర్చాలని తెలిపారు. దీనికి వివిధ సాహితీ సంస్థల, ప్రజల సహకారం, మరీ ముఖ్యంగా తాము పుట్టి పెరిగిన ప్రాంతాలలో ఉన్న గ్రంథాలయాల అభివృద్ధికి ప్రవాస భారతీయల వితరణ లోడైతే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు"



# నాట్స్ 5కె వాక్...

అమెరికాలో తెలుగు వారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా డల్లాస్ లో 5కే రన్/1కే ఫన్ వాక్, ఫుడ్ డ్రైవ్ లను నిర్వహించింది. నాట్స్ డల్లాస్ విభాగం ప్రతి యేటా గాంధీ జయంతి సందర్భంగా మన తెలుగు వారిలో ఆరోగ్యంపై అవగాహన కలిగించేం దుకు, వారిని భాగస్వాములను చేసేందుకు ఈ కార్యకమాన్ని 2014 నుంచి నిర్వహిస్తూ వస్తుంది.. ఈ క్రమంలోనే ఈ ఏడాది కూడా నిర్వహించిన ఈ రన్స్ కు స్థానిక తెలుగు వారి నుంచి మంచి మద్దతు లభించింది.



డల్లాస్-ఫోర్టువర్తు మెట్రో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి దాదాపు 100 మందికి పైగా ఈ రేసులో పాల్గొన్నారు. ఫిటెనెస్ కోసం పరుగులు పెట్టే వారంతా 5కె రన్‌లో పాల్గొంటే.. ఆరోగ్యం కోసం 1కె ఫన్‌లో సరదాగా నడస్తూ ఉత్సాహంగా పోటీ పడ్డారు. ఈ పరుగు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రేస్ బిబ్స్ ను అందించడం జరిగింది. దీని ఆధారంగా వారు 5కే రన్ పూర్తి చేయటానికి తీసుకున్న సమయం, వారి వయోపరిమితి ఆధారంగా, మొదటి మూడు స్థానాలలో నిలిచిన వారిని విజేతలుగా ప్రకటించి వారికి పతకాలను అందించటం జరిగింది.

మన తెలుగువారి కోసం ఇలాంటి చక్కటి కార్యక్రమాలు చేపడుతున్న నాట్స్ డల్లాస్ నాయకత్వాన్ని ఈ రన్‌కు విచ్చేసిన వారంతా ప్రశంసించారు. నాట్స్ పిలుపుకు స్పందించి వచ్చిన ప్రతి ఒక్కరికి నాట్స్ ప్రెసిడెంట్ బాపు నూతి ధన్యవాదాలు తెలిపారు. నాట్స్ ఇదే స్పూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందని హామీ ఇచ్చారు. నాట్స్ బోర్డ్ డైరెక్టర్ రాజేంద్ర మాదాల ఈ రన్ విజయవంతం కావడానికి తన వంతు సహకారం అందించారు. నాట్స్ డల్లాస్ చాప్టర్ కార్యక్రమాలకి తమ సహాయ సహకారాలను అందిస్తున్న అందరికి చాప్టర్ కోఆర్డినేటర్ సత్య శ్రీరామినేని ధన్యవాదాలు తెలిపారు. స్వాగత్ బిర్యానీస్ ఇండియన్ క్యూసిన్, ఫార్మ్ 2 కుక్, హింద్ సైట్, కోపెల్ చెస్ క్లబ్, వైకుంట్ డెవలపర్స్, క్లౌడ్ జెనిక్స్, ఏజ్విక్స్ ఫార్మాస్యూటికల్స్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**సాల్వేషన్ ఆర్మీ కోసం నాట్స్ ఫుడ్ డ్రైవ్**

నాట్స్ ప్రతి యేటా గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే ఫుడ్ డ్రైవ్ కూడా డల్లాస్ నాట్స్ విభాగం ఈ 5కే రన్ తో పాటు నిర్వహించింది. ఈ ఫుడ్ డ్రైవ్ కి కూడా మన తెలుగు వారి నుంచి విశేష స్పందన లభించింది. దీని ద్వారా విరాళంగా వచ్చిన ఆహారాన్ని డల్లాస్‌లోని స్థానిక సాల్వేషన్ ఆర్మీకి విరాళంగా అందించడం జరిగింది.

డల్లాస్ టీం క్రీడా విభాగ నాయకులు గౌతం కాశిరెడ్డి, నాట్స్ డల్లాస్ చాప్టర్ కో-కోర్డినేటర్ రవి తాండ్ర, డల్లాస్ టీం సభ్యులు శ్రీధర్ న్యాలమడుగుల, రవీంద్ర చుండూరు, శ్రీనివాస్ ఉరవకొండ, త్రినాథ్ పెద్ది, యశిత, రేహాన్, సందీప్ తాతినేనితో పాటు ఇతర సభ్యులు ఈ కార్యక్రమం విజయ వంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

నాట్స్ డల్లాస్ విభాగం చేపట్టిన రన్, ఫుడ్ డ్రైవ్ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి, ప్రత్యేకంగా క్రీడా విభాగ సభ్యులకు నాట్స్ ఛైర్ విమెన్ అరుణ గంటి, నాట్స్ ప్రెసిడెంట్ బాపయ్య చౌదరి (బాపు) నూతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

---

# క్యాట్స్ దీపావళి వేడుకులు

క్యాపిటల్ ఏరియా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో వాషింగ్టన్ డీసి మెట్రో ప్రాంతంలో గైథర్స్‌బర్గ్ హై స్కూల్‌లో దసరా, దీపావళి వేడుకలను వైభవంగా నిర్వహించారు. క్యాట్స్ అధ్యక్షులు సతీష్ వడ్డీ గారి అధ్యక్షతన, ఉపాధ్యక్షులు రామ యరుబండి గారు, జనరల్ సెక్రటరీ పార్థ బైరెడ్డి, కల్చరల్ చైర్ విజయ దొందేటి, కోశాధికారి రమణ మద్దికుంట, కమ్యూనిటీ అఫైర్స్ చైర్ కౌశిక్ సామ వేడుకలకను ప్రారంభించగా కల్చరల్ కో చైర్స్ లావణ్య, హరిత, జయశ్రీ, నవ్య, మీనా, ప్రత్యూష, జ్యోతి, పద్మ, సత్య గార్లతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలకు 1000 మందికి పైగా ప్రేక్షకులు హాజరయ్యారు. ఈ సంబరాల్లో స్థానిక కళాకారులైన పిల్లలు, పెద్దలు 250 మందికి పైగా పాల్గొని వారి ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. జ్యోతి ప్రజ్వలన మరియు గణేశ ప్రార్థనతో ప్రారంభించిన ఈ తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలు, భారత దేశ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా సాగాయి. టాలీవుడ్ గాయని గాయకులు లిప్సిక, రోల్ రీడ రఘురాం వాళ్ళ గానామృతంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ వేడుకలలో ముఖ్యంగా స్థానిక కళాకారులు ప్రదర్శించిన రీటా డాన్స్ అకాడమీ వారి దశావతారాల నృత్య ప్రదర్శన, ఫ్రీస్టైల్ డాన్స్ స్కూల్ వారి దేశభక్తి గీతం తో చిన్నారులు చేసిన డాన్సులు, స్టార్స్ స్టూడియో వారి తెలుగు ఆధారిత సాంప్రదాయ వస్త్రాలంకరణ, బాల దత్త వారి చిన్నారులు పాడిన భాగవత గీత శ్లోకాలు, శాస్త్రీయ నృత్యాలు, దేశీ టాలెంట్ వారి సంగీత విభావరి ఇంకా మరెన్నో టాలీవుడ్ మరియు బాలీవుడ్ డాన్స్ లు డిజెతో కలుపుకొని కార్యక్రమ సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన ఓ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అదే బ్రైడల్ ఫ్యాషన్ షో. భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల సంప్రదాయలకు అనుగుణముగా పెళ్లి కూతురులా ముస్తాబుతో చేసిన ఈ బ్రైడల్ ఫ్యాషన్ షో కనువిందు చేసింది. క్యాట్స్ నిర్వహించిన చెస్ మరియు మ్యాథ్స్ టాలెంట్ పోటీల్లో 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మధు కోలా, సందీప్ గారు, తేజ గారి ఆధ్వర్యంలో వాలంటీర్స్‌గా సాయి అరిగేలా, అరుణ, సంకీర్త తో నిర్వహించి అందులో గెలుపొందిన చిన్నారులందరికీ కాట్స్ ట్రోఫీలు, మెడల్స్ మరియు ప్రైజ్ మనీ ని విచ్చేసిన అతిధిలతో అందజేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన మయూర్ మోడీ గారు అమెరికన్ డైవర్సిటీ గ్రూప్ ద్వారా ఆయన చేసిన సేవలను గుర్తించి కాట్స్ వారు వారిని ఘనంగా సత్కరించారు. టీడీఫ్ నుంచి విశ్వేశ్వర కలవల గారు, లోకల్ లీడర్ శ్రీధర్ నాగిరెడ్డి గారు, మీడియా మిత్రులు ఈశ్వర్ బండ గారు, వేణు నక్షత్రం గారు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమాలన్ని ట్రస్టీ రామ్ మోహన్ కొండ గారు, మధు కోలా గారు, భాస్కర్ గారు, అనిల్ రెడ్డి గారు మరియు అడ్వైజర్స్ రవి బొజ్జ గారు, ప్రవీణ్ కాటంగూరి గారు, గోపాల్ నున్న గారు, రమేష్ రెడ్డి గారు రీజినల్ ఉపాధ్యక్షులు హరీష్ కొండమడుగు, రవి గణపురం మరియు కాట్స్ ఎగ్జిక్యూటివ్ టీమ్ అవని, రజని, అనుపమ, కృష్ణ కిషోర్, రంగ, లక్ష్మీకాంత్, శివ పిట్టు, పవన్ ధనిరెడ్డి, మహేష్ అనంతోజు, సాయి జితేంద్ర, కోట్ల తిప్పారెడ్డి, వికాస్ ఉలి, శరత్, సందీప్, దయానంద్, రఘు, గిరి బండి ఆధ్వర్యంలో విజయవంతంగా సాగాయి.



# వైభవంగా జరిగిన బాటా స్వర్ణోత్సవ వేడుకలు

బే ఏరియా తెలుగు అసోసియేషన్ 50వ వార్షికోత్సవ వేడుకలను అక్టోబర్ 22వ తేదీన శాంతాక్లారా కన్వెన్షన్ సెంటర్‌లో అంగరంగ వైభవంగా జరిపారు. ఉదయం 11 నుంచి రాత్రి 11 వరకు వివిధ కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ సంగీత కచేరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యాంకర్, సినీనటి అనసూయ ఉమెన్స్ ఫోరం వాళ్ళు ఏర్పాటు చేసిన నారీ కార్యక్రమం ద్వారా ఆకట్టుకుంది. ఫణి నారాయణ వీణా వాద్య కచేరీ, అవధానసామ్రాట్ మేడసాని మోహన్ సాహిత్య కార్యక్రమం వంటివి ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో హైలైట్‌గా నిలిచాయి. జబర్దస్త్ టీమ్ కామెడి మరో హైలైట్ కార్యక్రమం. ప్రముఖ టాలీవుడ్ నిర్మాత అశ్వనీదత్ ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అమెరికా తెలుగు కమ్యూనిటీలో ప్రముఖులుగా పేరు పొందిన డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డికి దాతృత్వ సింధు పురస్కారాన్ని అందజేశారు. మరో ప్రముఖులు జయరామ్ కోమటిని ప్రవాస బంధు పేరుతో సత్కరించారు. తెలుగు భాషకు, సాహిత్యానికి విశేషంగా కృషి చేస్తున్న రచయి-ంత, రేడియో హోస్ట్ కిరణ్ ప్రభను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ వేడుకల్లో భాగంగా బాటా కమిటీ నాయకులు, ప్రస్తుత కమిటీ నాయకులతోపాటు, గతంలో కమిటీల్లో పని చేసిన నాయకులు, దాతలు, స్పాన్సర్లకు ప్రత్యేకంగా బాంక్వెట్ డిన్నర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరై బాటా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఎస్‌ఎఫ్‌ఓ ఇండియన్ కాన్సులేట్ కాన్సల్ జనరల్ డా. టీవి. నాగేంద్ర ప్రసాద్ ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు. మిల్‌పిటాస్ మేయర్ రిచ్ ట్రాన్, ఫ్రీమాంట్ కౌన్సిల్ మెంబర్ రాజ్ సల్వాన్, అసెంబ్లీ సభ్యుడు ఆష్ కల్రా, శాంతాక్లారా కౌంటీ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ సుశాన్ ఇల్లెన్‌బర్గ్, సన్నివేల్ మేయర్ లిసా గిల్లిమోర్, శాంతాక్లారా కౌంటీ సూపర్‌వైజర్ ఒట్టో లీ, శాంతాక్లారా కౌంటీ అసెంబ్లీ మెంబర్ అలెక్స్ లీ ఆఫీస్ ప్రతినిధి, సూపర్ వైజర్ క్లిందీ చేవేజ్, శాంతాక్లారా కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ జెఫ్ రోజెన్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని బాటాకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ మెన్ ఆర్‌ఓ ఖన్నా, ఎరిక్ స్వాల్‌వెల్ కూడా అభినందన సందేశాన్ని పంపించారు.

బే ఏరియాలోని పలు నాట్యకళాశాలలకు చెందిన విద్యార్థులు, వారి గురువులతో కలిసి సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చి అందరినీ మైమరపింపజేశారు. జబర్దస్త్ టీమ్‌కు చెందిన ఆటో రామ్‌ప్రసాద్, బుల్లెట్ భాస్కర్, వారి టీమ్ చేసిన హాస్య కార్యక్రమాలు అందరినీ కడుపుబ్బ నవ్వించింది. తార్ మార్ తక్కర్ పేరుతో ఎస్.ఎస్. థమన్ నిర్వహించిన కార్యక్రమం కూడా విశేషంగా ఆకట్టుకుంది. పౌరాణిక నాటకానికి ప్రాణం పోసేలా బాటా నాయకులు నిర్వహించిన శ్రీకృష్ణరాయబారం పౌరాణిక నాటిక అహో అనిపించింది. వీణ ది ఎవరెస్ట్ పేరుతో ఫణి నారాయణ వీణావాదన మైమరపింపజేసింది. జంతర్‌మంతర్ కామెడి స్కిట్ నవ్విస్తే, డ్యాన్స్‌లు ఇతర కార్యక్రమాలు వచ్చినవారికి ఉల్లాసాన్ని కలిగించాయి. పాపులర్ నటి అనసూయ స్పెషల్ గెస్ట్‌గా కనిపించారు. అల అమెరికాపురంలో పేరుతో ఎస్.ఎస్. థమన్, డ్రమ్మర్ శివమణితో కలిసి తనదైన శైలిలో చేసిన లైవ్ కార్యక్రమం బాటా స్వర్ణోత్సవ వేడుకలకు హైలైట్‌గా కనిపించింది.

బాటా వలంటీర్లు అందరూ కష్టపడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు, సహకరించిన దాతలకు, ఇతరులకు హరినాథ్ చికోటి (ప్రెసిడెంట్) అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

























# 23 వ తానా మహాసభలకు విరాళాల సేకరణలో సరికొత్త రికార్డు






ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) 23వ మహాసభల సన్నాహక కార్యక్రమ విందులో పెద్ద ఎత్తున తెలుగు ప్రజలు పాల్గొని చారిత్రాత్మిక స్థాయిలో విరాళాలు ప్రకటించారు. తానా 45 సంవత్సరాల చరిత్రలో మహాసభల విరాళాల సేకరణలో సరికొత్త రికార్డు సృష్టించింది. కోవిడ్ మహమ్మారి తీవ్రతతో 2021 లో నిర్వహించాల్సిన మహాసభలు వాయిదాపడి దాదాపు నాలుగేళ్ళ తర్వాత ఫిలడెల్ఫియా నగరంలో 2023 జులై 7 నుండి 9 వరకు జరగబోతున్న తానా మహాసభల సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా శనివారం నవంబర్ 5నాడు పెన్సిల్వేనియా రాష్ట్రంలోని వార్మిన్స్టర్ నగరంలోని ఫ్యూజ్ బ్యాంక్వెట్ హాల్ లో జరిగిన విరాళాల సేకరణ కార్యక్రమానికి అంచనాలకి మించిన స్పందన లభించింది. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, కన్వీనర్ పొట్లూరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన విరాళాల సేకరణ విందులో ఎనిమిది వందల మందికి పైగా ప్రవాసులు పాల్గొని గతంలో జరిగిన అన్ని విరాళాల సేకరణని మించిపోయేలా దాదాపు నలభై ఎనిమిది కోట్ల రూపాయల (ఆరు మిలియన్ల డాలర్లు) విరాళాలు ప్రకటించారు.

తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి హాజరైన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, %జుజ, దీూణ% మరియు ఫౌండేషన్ సభ్యులను మరియు మాజీ అధ్యక్షులను, ఇతర కమిటీ సభ్యులను పరిచయం చేసి సమాజానికి వారు చేసిన సేవలను కొనియాడారు. తానా సభ్యులు, వాలంటీర్లు, దాతలు సంఘం అభివృద్ధికి వారు చేసిన కృషిని,సమాజానికి చేసిన సేవలను అభినందించారు. 23వ తానా మహాసభల ప్రాముఖ్యతను చాలా వివరంగా వివరించారు. ప్రతి ఒక్క దాతను పరిచయం చేసి మరియు గుర్తించడానికి సమయాన్ని వెచ్చించి ఆనందోత్సాహాలు, కరతాళధ్వనులు మధ్య నిధుల సేకరణ కార్యక్రమం ఆసక్తికరంగా సాగింది. ప్రతిష్టాత్మక తానా మహాసభలు దాదాపు నాలుగేళ్ళ తర్వాత నిర్వహిస్తుండటంతో పాటు అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు నేతృత్వంలోని తానా కార్యవర్గం గత పదహారు నెలలుగా చేసిన సేవలు, చేపట్టిన వినూత్నమైన కార్యక్రమాలు ప్రవాస భారతీయుల్లో 23వ తానా మహాసభల పట్ల ఆసక్తిని పెంచి విరాళాల సేకరణ కార్యక్రమానికి ఊహించని స్పందన లభించినట్లు మహాసభల కన్వీనర్ పొట్లూరి రవి తెలిపారు. విరాళాల కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పీపుల్స్ మీడియా అధినేత విశ్వప్రసాద్, డెక్కన్ స్పైస్ గోవర్ధన్ బోబ్బా, జగదీశ్ యలమంచిలి మరియు వాలంటీర్లకు కృత్షతలు తెలియజేశారు.

# ఖతార్‌లో వైభవంగా కార్తీక వనభోజనాలు



ఖతార్‌లోని ఆంధ్ర కళావేదిక ఆధ్వర్యంలో కార్తీక మాస కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్తీక వనభోజనాలు ఆద్యంతం సందడిగా కొనసాగాయి. మొసయిద్ ఫ్యామిలీ పార్కులో తొలిసారి నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చిందని ఆంధ్ర కళావేదిక అధ్యక్షులు వెంకప్ప భాగవతుల తెలిపారు. ఈ కార్యక్రమానికి ఒక్కరోజులోనే 300మందికి పైగా రిజిస్ట్రేషన్లు చేసుకుని రికార్డు సృష్టించారని, ఎండను సైతం లెక్కచేయకుండా ఈ వనభోజనాలకు దాదాపు 450మందికి పైగా చిన్నా, పెద్ద అంతా కలిసి హాజరై సందడి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసినందుకు సహకరించిన స్పాన్సర్లు, స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్ర కళావేదిక ప్రధాన కార్యదర్శి విక్రం సుఖవాసి మాట్లాడుతూ.. ఇండియన్ కల్చరల్ సెంటర్ జనరల్ సెక్రటరీ కృష్ణకుమార్, ఇండియన్ కమ్యూనిటీ బెనివలెంట్ ఫోరమ్ నుంచి రజని మూర్తి, తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాజా నిజాముద్దీన్, తెలుగు బిజినెస్ అసోసియేషన్ అధ్యక్షులు లుత్ఫీ, సత్యనారాయణ మలిరెడ్డి, గొట్టిపాటి రమణ, హరీష్ రెడ్డి, తెలంగాణ గల్ఫ్ సమితి కార్యవర్గ సభ్యులు హాజరై తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించినందుకు ఆంధ్ర కళా వేదిక కార్యవర్గ బృందాన్ని అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం నిర్వహించిన లక్కీ డ్రాలో గెలిచిన మొదటి ముగ్గురికి బంగారు నాణేలు, ఉసిరి చెట్టు కొమ్మల క్రింద రుచికరమైన సంప్రదాయ విందు భోజనం, మసాలా మజ్జిగ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన కార్యవర్గ సభ్యులు విక్రమ్ సుఖవాసి, కేటీ రావు, వీబీకే మూర్తి, శిరీషా రామ్, సాయి రమేష్, సోమరాజు, రవీంద్రలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.




# స్విట్జర్లాండ్‌లో ఘనంగా దీపావళి వేడుకలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్విట్జర్లాండ్ ఆధ్వర్యంలో జ్యూరిచ్ నగరంలో అక్టోబర్ 30వ తేదీన నిర్వహించిన దీపావళి వేడుకల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన 400 మంది పాల్గొని విజయవంతం చేశారు. భారత సంప్రదాయం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల ఆటపాటలతో ఈ వేడుకలు కన్నులపండువగా కొనసాగాయి. దీపావళి వేడుకల్లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్విటర్లాండ్ ప్రెసిడెంట్ గనికాంబ కడలి, జనరల్ సెక్రెటరీ డాక్టర్ దుర్గారావు కారంకి, ట్రెజరర్ మాధురి ముళ్ళపూడి, కల్చరల్ సెక్రెటరీ మాణిక్యవల్లి చాగంటి, స్పోర్ట్స్ సెక్రెటరీ రామచంద్ర వుట్టి, ఇతర తెలుగు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రవితేజ "ధమాకా"

మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాథరావు నక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా. రవితేజ సరసన టాలీవుడ్ ఫేవరేట్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రాన్ని టిజి విశ్వ ప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత.దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ధమాకా విడుదల తేదిని ప్రకటించారు మేకర్స్. డిసెంబర్ 23న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ధమాకా పాటలు, టీజర్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇటీవలే విడుదలైన మాస్ క్రాకర్ టీజర్ సినిమా ట్యాగ్ లైన్ కి తగ్గట్టు 'డబుల్ ఇంపాక్ట్' క్రియేట్ చేసింది. ప్రసన్న కుమార్ బెజవాడ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందించగా, కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫర్ గా. భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు.





# అల్లు శిరీష్ మూవీ....

అల్లు శిరీష్ దాదాపు రెండేళ్ల విరామం తరువాత నటించిన రొమాంటిక్ 'మూవీ 'ఊర్వశివో రాక్షసివో'. రాకేష్ శశి తెరకెక్కించాడు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్. తమిళంలో 'జెర్సీ' ఫేమ్ హరీష్ కళ్యాణ్ రైజా విల్సన్ జంటగా నటించిన 'ప్యార్ ప్రేమ కాదల్' ఆధారంగా ఈ మూవీని తెలుగులో రీమేక్ చేశారు. జీఏ2 పిక్చర్స్ అల్లు అరవింద్ సమర్పణలో శ్రీ తిరుమల ప్రొడక్షన్స్ బ్యానర్ పై ధీరజ్ మొగిలినేని నిర్మించారు. రొమాంటిక్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీ టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. టీజర్ లో అల్లు శిరీష్ అను ఇమ్మాన్యుయేల్ ల మధ్య కుదిరిన కెమిస్ట్రీ ఇద్దరి మధ్య చిత్రీకరించిన హాట్ రొమాంటిక్ సీన్స్ లిప్ లాక్ సన్నివేశాలు యూత్ ని ఎట్రాక్ట్ చేస్తున్నాయి. సినిమా పూర్తిగా యూత్ ని టార్గెట్ చేస్తూ రూపొందించినట్టుగా టీజర్ తో ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు. ఇక సెకండ్ హాఫ్ అంతా ఎమోషన్స్ తో సాగుతుందట. ఇదిలా వుంటే ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయం ఒకటి తాజాగా బయటికి వచ్చింది. టీజర్ లో అల్లు శిరీష్ అను ఇమ్మాన్యుయేల్ లిప్ లాక్ లతో రెచ్చిపోయిన తీరు షాక్ కు గురిచేసిన విషయం తెలిసిందే. కేవలః ఒక లిప్ లాక్ చూసే ఇలా అయిపోతే సినిమాలో ఏకంగా పదహారు లిప్ లాక్ లు వున్నాయట అవి చూసి ఇంకేమంటారో.. ఎలాంటి షాక్ గురవుతారో అనే కామెంట్ లు వినిపిస్తున్నాయి.

# సరికొత్తగా మేఘా ఆకాష్

రాహుల్ విజయ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న సినిమా "మాటే మంత్రము". ఈ చిత్రాన్ని మేఘ ఆకాష్ తల్లి బిందు ఆకాష్ సమర్పిస్తున్నారు. కోట ఫిలిం ఫ్యాక్టరీ ట్రిప్పి ఫ్లిక్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై ఎ సుశాంత్ రెడ్డి, అభిషేక్ కోట నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సుశాంత్ రెడ్డి కథను అందించగా...అభిమన్యు బద్ది దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రొమాంటిక్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్నదీ సినిమా. హీరోయిన్ మేఘా ఆకాష్ పుట్టినరోజు సందర్భంగా సినిమా నుంచి ఆమె ఫస్ట్ లుక్ ను ఇటీవల విడుదల చేశారు. రెబల్ కావ్యగా మేఘా ఆకాష్ లుక్ సరికొత్తగా ఉంది. హాకీ స్టిక్ పట్టుకుని స్మోక్ చేస్తున్న కావ్య డ్రీమ్స్, హాబీస్, ఎమోషన్స్ అన్నీ ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో చూపించారు. కావ్య ఒక రెబల్ గర్ల్. మేఘా ఆకాష్ ను ఇప్పటిదాకా చూడని కొత్త క్యారెక్టర్ లో చూస్తారని సినిమా యూనిట్ చెబుతోంది.



# ఓపెన్ ప్లాట్లకు అన్నీ చోట్లా పెరుగుతున్న డిమాండ్





రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టాలనుకున్నవారు ఇప్పుడు ఓపెన్ ప్లాట్లను కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీంతో వివిధ నగరాల్లో ఉన్న ఓపెన్ ప్లాట్లకు డిమాండ్ బాగా పెరిగింది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలతో పాటూ గుర్గావ్‌లోని కొన్ని ప్రధాన ప్రాంతాలలోని నివాస స్థలాలకు డిమాండ్ పెరుగుతోందని చెబుతున్నారు. గత మూడు సంవత్సరాలలో ఈ నగరాల్లో భూముల ధరలు 13-21 శాతం మేర పెరిగాయని అదే సమయంలో అపార్ట్‌మెంట్ల ధరలలో మాత్రం 2-6 శాతం మేర వృద్ధి ఉందని అంటున్నారు. ఇతర దక్షిణాది నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లోని ఓపెన్ ప్లాట్లకే డిమాండ్ ఎక్కువగా కనిపిస్తోంది. 2018-21 మధ్య కాలంలో నగరంలోని స్థలాలలో గరిష్టంగా 21 శాతం వార్షిక వృద్ధి రేటు నమోదవుతుంది. శంకర్‌పల్లి, పటాన్‌చెరు, తుక్కుగూడ, మహేశ్వరం, షాద్‌నగర్ ప్రాంతాల్లోని స్థలాలకు డిమాండ్, ధరల పెరుగుదల ఎక్కువగా ఉందని తెలిపింది. కాగా చెన్నైలో ప్లాట్లలో వార్షిక వృద్ధి రేటు 18 శాతం, బెంగళూరులో 13 శాతం ఉంది. చెన్నైలో అంబత్తూరు, అవడి, ఒరగడం, శ్రీపెరంబుదూర్, తైయూర్ ప్రాంతాలలో, బెంగళూరులో నీలమంగళ, దేవనహల్లి, చిక్కబల్లాపూర్, హొస్కోట్, కొంబల్‌గోడు ప్రాంతాల్లోని నివాస ప్లాట్లకు ఆదరణ ఎక్కువగా ఉంది. 2018-21 మధ్య ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ప్లాట్ల వార్షిక వృద్ధి రేటు 15 శాతంగా ఉంది. సోహ్నా, గుర్గావ్‌లో భూముల ధరలు ఏటా 6 శాతం పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో కూడా శివారులో ఉన్న భూములకు డిమాండ్ ఇప్పుడు బాగా పెరిగింది. అదే సమయంలో హైదరాబాద్ చుట్టుప్రక్కల ఉన్న జిల్లాల్లో కూడా ఓపెన్ ప్లాట్ల విక్రయాలు బాగా పుంజుకున్నాయి. యాదాద్రి, భువనగిరి ఇతర చోట్ల కూడా ఓపెన్ ప్లాట్లకు డిమాండ్ కనిపిస్తోంది.

## మహీంద్రా లైఫ్‌స్పేస్ డెవలపర్స్ పెట్టుబడులు

రియల్టీ సంస్థ మహీంద్రా లైఫ్‌స్పేస్ డెవలపర్స్ తాజాగా అంతర్జాతీయ పెట్టుబడి సంస్థ యాక్టిస్‌తో సంయుక్త భాగస్వామ్య కంపెనీ ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా ఇండస్ట్రియల్, లాజిస్టిక్స్ కేంద్రాలను అభివృద్ధి పరుస్తున్నాయి. ఇందుకోసం రూ. 2,200 కోట్ల ముందస్తు పెట్టుబడిని పెట్టినట్లు పేర్కొన్నాయి. ఈ స్పెషల్ పర్పస్ వెహికిల్స్‌లో మహీంద్రా లైఫ్‌స్పేస్ డెవలపర్స్‌కు 26-40 శాతం వాటా, మిగిలినది యాక్టిస్, అనుబంధ కంపెనీలు సొంతం చేసుకుంటాయి. మహీంద్రా వరల్డ్ సిటీస్‌లో 100 ఎకరాల వరకు ఇందుకోసం కేటాయిస్తారు. కొత్త కేంద్రాల స్థాపనతోపాటు ఇప్పటికే ఉన్న ఫెసిలిటీలను కొనుగోలు చేయాలని భాగస్వామ్య సంస్థలు నిర్ణయించాయి. బహుళజాతి, భారతీయ క్లయింట్ల నుండి గ్రేడ్ ఏ గిడ్డంగులు, తయారీ సౌకర్యాల కోసం బలమైన, వేగవంతమైన డిమాండ్‌ను చూస్తున్నామని మహీంద్రా లైఫ్‌స్పేస్ డెవలపర్స్ ఎండీ అరవింద్ సుబ్రమణియన్ తెలిపారు. చెన్నై, జైపూర్‌లో ఇటువంటి ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశామన్నారు.




Live
A peaceful life closer to nature...
SUNRISE
Infra Properties Pvt. Ltd.
Building The Future
DIRECTORATE OF
DTCP LAYOUT
TOWN AND COUNTRY PLANNING
Launching
SOON
Gitam University
Pepsico
IIT Kandi
Location Highlights
Site is just 300 MTRS away from Regional Ring Road (RRR)
Falls with in limits of Sanga-Reddy Municipality
Site is Very near to BHEL, BDL, ODL & ICRISAT.
Very near to Sangareddy Dt. Headquarters.
Surrounded by IIT Kandi, GITAM University, Pepsi Co
RRR
Golden Nature's Avenue
Residential Villa Plots @ Peddapur
For Details Contact : 9059894912, 9440566702

RNI APTEL/ 2010 / 34498

PREMIUM VILLA PLOTS

Projects By

KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT
TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*



LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

*Warm Welcome to*
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

## Farms & Resorts @ Kolanupaka



**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

*Call : +91 98666 67353*